మహాప్రస్థానం

Previous Next

5వ భాగము

## శైశవగీతి

పాపం,పుణ్యం, ప్రపంచమార్గం---
కష్టం,సౌఖ్యం, శ్లేషార్థాలూ
ఏమీఎరుగని పూవుల్లారా,
అయిదారేడుల పాపల్లారా :

మెరుపుమెరిస్తే,
వానకురిస్తే,
ఆకసమునహరివిల్లు విరిస్తే
అవిమీకే అని ఆనందించే
కూనల్లారా:

అచ్చటికిచ్చటి కనుకోకుండా
ఎచ్చటెచ్చటికోఎగురుతుపోయే,
ఈలలువేస్తూ ఎగురుతుపోయే
పిట్టల్లారా:
పిల్లల్లారా:

గరికిపచ్చమైదానాల్లోనూ,
తామరపూవులకోనేరులలో,
పంటచేలలో,బొమ్మరిళ్ళలో,
తండ్రిసందిటా, తల్లికౌగిటా,
దేహధూళితో,కచభారంతో,
నోళులవ్రేళులు, పాలబుగ్గలూ,
ఎక్కడచూస్తే అక్కడ మీరై
విశరూపమునవిహరిస్తుండే
పరమాత్ములు
ఓచిరుతల్లారా :

మీదే,మీదే సమస్త విశం :

మీరేలోకపు భాగ్యవిధాతలు:
మీహాసంలో మెరుగులుతీరును
వచ్చేనాళ్ళవిభాప్రభాతములు:
ఋతువులరాణి వసంతకాలం
మంత్రకవాటంతెరుచుకునీ ,
కంచువృషభములఅగ్ని శ్వాసం
క్రక్కేగ్రీష్మం కదలాడీ,
ఏళ్ళూ,బయళ్ళూ, ఊళ్ళూ,బీళ్ళూ
ఏకంచేసే వర్షాకాలం,
సచ్ఛకౌముదుల శరన్నిశీథినులు,
హిమానీనిబిడ హేమంతములు,
చలివడకించేశైశిరకాలం
వస్తూపోతూ దాగుడు మూతల
క్రీడాలాడుతవిమీ నిమిత్తమే :
ఇవాళలాగేఎప్పుడు కూడా
ఇనబింబంపయనించు నింగిపై :
ఎప్పుడుకూడా ఇవాళలాగే
గాలులువీచును, పూవులుపూచును :
నాకుకనంబడు నానాతారక,
లనేకవర్ణా, లనంతరోచులు
దిక్కుదిక్కులాదివ్యగీతములు
మీరువీటికి వారసులే :ఇవి
మీలోకూడా మిలమిలలాడును:

నాగత శైశవ రాగమాలికల
ప్రతిధ్వనులకై,
పోయినబాల్యపు చెరిగినపదముల
చిహ్నాలకోసం,
ఒంటరిగాకూర్చుండి ఊరుపులు
కదిలేగాలికి కబళమునిస్తూ,
ప్రమాదవీణలు కమాచిపాడగ
సెలయేళ్ళను,లేళ్ళను లాలిస్తూ,
పాతాళానికిపల్టీకొట్టీ
వైతరణీనదిలోతులు చూస్తూ,
శాంతములే,కే కాంతముగా, ది
గ్భ్రాంతిలోమునిగి గుటకలు వేస్తూ,
మెటికవిరుస్తూ ఇట కూర్చుండిన

నను చూస్తుంటే నవ్వొస్తోందా?

ఉడుతల్లారా:
బుడతల్లారా:
ఇదినా గీతం, వింటారా ?

9-6-1934

## అవతలిగట్టు

-----ఇవేమిటివింత భయాలు?
-----ఇంట్లో చీకటి ;
-----ఇవేమిటిఅపసరాలు ?
-----తెగిందితీగ :
-----అవేమిటారంగుల నీడలు ?
-----చావూ,బ్రతుకూ ;
-----ఎచటికిపోతా వీ రాత్రి ?
-----అవతలిగట్టుకు ;

16-6-1934

## సాహసి

ఎగిరించకులోహవిహంగాలను;
కదిలించకుసుప్త భుజంగాలను;

ఉండనీ,
మస్తిష్కకులాయంలో;
మనోవల్మీకంలో;

అంతరాళభయంకర
ప్రాంతరాలనానీ విహారం ?
ముళ్ళదారినానీ సంచారం ?

పలికించకుమౌనమృదంగాలను;
కెరలించకుశాంతతరంగాలను;
హృదయంలోదీపం పెట్టకు :
మంత్రనగిరిసరి హద్దులుముట్టకు ;

9-7-1934

# కళారవి

పోనీ,పోనీ.
పోతేపోనీ :
సతుల్, సుతుల్, హితుల్పోనీ
పోతేపోనీ :
రానీ,రానీ ,
వస్తేరానీ ;
కష్టాల్, నష్టాల్ ,
కోపాల్,తాపాల్, శాపాల్, రానీ ;
వస్తేరానీ ;
తిట్లూ, రాట్లూ, పాట్లూ, రానీ ;
రానీ,రానీ :
కానీ,కానీ ;
గానం, ధ్యానం ;
హసం,లాసం ;
కానీ: కానీ ;
కళారవీ: పవీ : కవీ :

11-7-1934

# భిక్షువర్షీయసి

దారిపక్క, చెట్టు క్రింద,
ఆరినకుంపటి విధాన
కూర్చున్నదిముసల్దొకతె
మూలుగుతూ,ముసురుతున్న
ఈగలతోవేగలేక.

ముగ్గుబుట్టవంటితలా,
ముడుతలుతేరిన దేహం,
కాంతిలేనిగాజు కళ్ళు,
తనకన్నా శవం నయం.

పడిపోయెనుజబ్బు చేసి ;
అడుక్కునేశక్తి లేదు;
రానున్నదిచలికాలం;
దిక్కులేనిదీనురాలు.

ఏళ్ళుముదిరి కీళ్ళుకదలి,
బతుకంటేకోర్కె సడలి---
పక్కనున్నబండరాతి
పగిదిగనేపడి ఉన్నది.

"ఆఅవే మరణిస్తే
ఆపాపం ఎవరి" దని
వెర్రిగాలిప్రశ్నిస్తూ
వెళ్ళిపోయింది;

ఎముకముక్క కొరుక్కుంటు
ఏమీఅనలేదు కుక్క.
ఒకఈగను పడవేసుకు
తొందరగాతొలగె తొండ

క్రమ్మెచిమ్మచీకట్లూ,
దుమ్ముురేగెనంతలోన.
"ఇదినా పాపం కా"దనె
ఎగిరివచ్చి ఎంగిలాకు.

13-8-1934

## ఒకక్షణంలో....

ఒకక్షణంలో
మనస్సులో ఏదో స్మృతి
తటస్మణి
మణీఘృణి
ఏదో మతి వికాసించి.

క్షణంలో
అదే పరుగు
మరేడకో...
ఆకులలో చీకటిలో
ఇరుల ఇరుకులలో
చినుకులలో
ఏడనో మరపులలో
మరపుల మడతలలో
కనబడక :

ఒకక్షణంలో
పూరపు సఖుని ముఖం
నవులతో
రంగుల పువులతో
కలకలమని కళలుకురిసి
హర్షంతో
ఆశావర్షంతో
కనుల వెనుక తెరముందర
కనిపించి,

మరుక్షణం
విడివడి మరేడకో--
వడివడి మరేడకో:

ఒకక్షణంలో
        సకల జగం
        సరభసగమనంతో....

పిమ్మటనిశ్శబ్దం.

ఆక్షణమందే
        గుండెల కొండలలో
        మ్రోగును మార్మోగును
        హుటాహుటిపరుగెత్తే
        యుగాల రథనాదం.

30-10-1984

## పరాజితులు

అలసినకన్నులు కాంచేదేమిటి?
తొణకినసప్నం,
తొలగినసర్గం ;

చెదిరినగుండెల నదిమేదేమిటి ?
అవతల,ఇవతల
అరులైఇరులై ;

విసిగినప్రానుల పిలిచేదెవరు ?
దుర్వతి,దుర్గతి,
దుర్మతి,దుర్మృతి :

27-1-1935

## ఆ:!

నిప్పులుచిమ్ముకుంటూ
నింగికినే నెరిగి పోతే,
నిబిడాశ్చర్యంతోవీరు---

నెత్తురుక్రక్కుకుంటూ
నేలకునే రాలిపోతే
నిర్దాక్షిణ్యంగావీరె...

2- 2-1935

# ఉన్మాది

అలకలన్నీఅట్టకట్టిన,
బొమికలన్నీప్రోపుపట్టిన,
కాగితంవలెపలచబారిన
వెర్రివాడా: కుర్రవాడా :

వీధికంతావెక్కిరింతగ,
ఊరికంతాదిష్టిబొమ్మగ,
తూముప్రక్కనధూళిలోనే
తూలుతున్నావా:

నీవుచూసే వెకిలి చూపూ,
నీవుతీసే కూనిరాగం,
మాకుతెలియని నీ ప్రపంచపు
మహారణ్యపుచిక్కుదారులు :

వెర్రివాడా: కుర్రవాడ :
నిన్నుచూసీ చూడనట్టే
తెలివిమీరినపెద్దమనుషులు
తొలగిపోతారు:

వెర్రివాడా: కుర్రవాడా :
క్షమిస్తావా: సహిస్తావా :
బుద్ధిమంతులునీకు చేసిన
దురన్యాయాన్ని:

అట్లుచూడకు , అట్లు పాడకు,
మమ్ము వేళాకోళ మాడకు:
వెర్రివాడా: కుర్రవాడా :
వేడుకుంటాము.

-1935

## సిన్‌బర్న్ కవికి

విషంక్రక్కే భుజంగాలో,
కదంత్రొక్కే తురంగాలో,
మదంపట్టిన మాతంగాలో
కవీ,నీ పాటల్ ?

వలయవిచల దిహంగాలో,
నిలయసాగర తరంగాలో,
యుద్ధగుంజన్మృదంగాలో
కవీ,నీ పాటల్ ?

షెల్లీకవనపు హల్లీసకమూ,
ఫ్రెంచిగీతుల మంచిరీతులు,
మోహినీగంధరగానం
కవీ,నీ పాటల్ :

ఎర్రకాంతులఇనోదయమూ,
రెక్కవిప్పిన రివల్యూషన్,
కడలివలపూ, వలపుకడలీ
కవీ,నీ పాటల్ :

కవీ: నీ గళ గళస్మంగళ
కళాకాహళ హళాహళిలో
కలిసిపోతిని: కరగి పోతిని :
కానరాకేకదలిపోతిని :

1936

## అద్వైతం

ఆనందంఅర్ణవమైతే,
అనురాగంఅంబరమైతే---

అనురాగపు టంచులుచూస్తాం,
ఆనందపు లోతులుతీస్తాం.

నీకంకణ నిక్వాణంలో,
నాజీవన నిర్వాణంలో---
నీమదిలో డోలలుతూగీ,
నాహృదిలో జ్వాలలు రేగీ ----
నీతలపున రేకులుపూస్తే,
నావలపున బాకులుదూస్తే---

మరణానికి ప్రాణంపోస్తాం,
స్వర్గానికి నిచ్చెనవేస్తాం.

హసనానికిరాణివి నీవై,
వ్యసనానికిబానిస నేనై---
విషమించినమదీయ ఖేదం,
వసుమించినతదీయ మోదం---
విషవాయువులైప్రవహిస్తే---

ప్రపంచమును పరిహాసిస్తాం,
భవిష్యమునుపరిపాలిస్తాం

వాసంతసమీరం నీవై,
హేమంతతుషారం నేనై ----
నీఎగిరిన జీవవిహంగం
నాపగిలిన మరణమృదంగం----
చిగురించినతోటలలోనో,
చితులుంచినచోటులలోనో---
వలయములైచలించినపుడే,
విలయములైజ్వలించినపుడే--

కాలానికి కళ్ళెం వేస్తాం,
ప్రేమానికి గొళ్ళెం తీస్తాం.

నీమోవికి కావిని నేనై,
నాభావికి దేవివి నీవై---
నీకంకణ నిక్వాణంలో,
నాజీవన నిర్వాణంలో---
ఆనందంఅర్ణవమైతే,

అనురాగంఅంబరమైతే---

ప్రపంచమును పరిహసిస్తాం,
భవిష్యమునుపరిపాలిస్తాం.

1936

## వాడు

అందరంకలిసి చేసిన ఈ
అందమైనవస్తుసముదాయంఅంతా
ఎక్కడోఒక్కడే వచ్చి
ఎత్తుకుపోతూ ఉంటే చూచి,
"అన్యాయం,అన్యాయం :"అని మేమంటే---
"అనుభవించాలిమీ కర్మ " అంటాడు.

పొద్దుపొడిచిపొద్దుగడిచేదాకా
ఎద్దుల్లాగపనిచేసే మమ్మల్ని
మొద్దుల్నీమొరటుల్నీ చేసి
ముద్దకికూడా దూరం చేశాడు.
"ఘోరంఇది, దారుణం ఇ"దంటే--
"ఆచారం: అడుగు దాటరా " దంటాడు.

భరించడంకష్టమైపోయి
పనిముట్లుమేము క్రిందనుపడవైచి---
"చెయ్యలేం,చస్తున్నాం మేము,
జీవనానికిఆసరా చూపించ" మంటే---
నోరుమూసి,జోడుతీసికొట్టి
"దౌర్జన్యానికిదౌర్జన్యం మం"దంటాడు.

## అభ్యుదయం

ఏవో,
ఏవోవో,ఏవోవో
ఘోషలువినబడుతున్నాయ్:
గుండెలువిడిపోతున్నాయ్:

ఎవరో,
ఎవరెవరో,ఎవరెవరో

తలవిరబోసుకు
నగ్నంగానర్తిస్తున్నారు : భయో
దిగ్నంగావర్తిస్తున్నారు :

అవిగో:
అవిగవిగో : అవి గవిగో :
ఇంకిన, తెగిపోయిన, మరణించిన
క్రొన్నెత్తురు: విపంచికలు : యువయోధులు:
నేడే,
ఈనాడే,ఈనాడే--
జగమంతాబలివితర్ధి :
నరజాతికిపరివర్తన :
నవజీవనశుభసమయం : అభ్యుదయం:

2-4-1937

మహాప్రస్థానం

[Previous](#) [Next](#)

8వ భాగము

# వ్యత్యాసం

అదృష్టవంతులుమీరు,
వెలుగునుప్రేమిస్తారు,
ఇరులనుదేషిస్తారు,
మంచికీచెడ్డకీ నడుమ
కంచుగోడలున్నాయిమీకు.

మంచిగదిలోనే
సంచరిస్తాయిమీ ఊహలు.
ఇదివరకేఏర్పడిందా గది.
అందుకేవడ్డించిన విస్తరిమీ జీవితం.
నిశ్చలనిశ్చితాలు మీవి.
మంచినిగురించి,
మర్యాద,మప్పితం గురించి,
నడతా,నాణ్యం, విలువలవిషయం
నిశ్చలనిశ్చితాలు మీవి.

మీకన్నులచూపులు సరళ రేఖలో:
రేఖచెదిరితే గొల్లుమనిపోతారు.
రేఖకవతలి వారంతా నేరగాళ్ళు.

రేఖనురక్షించడానికే
న్యాయస్థానాలు,రక్షకభట వర్గాలు,
చెరసాలలు,ఉరికొయ్యలు,
రేఖనుకాపాడక తీరదు.

అభాగ్యులంమేము,
సరిహద్దులుదొరకని
సంధ్యలలోఆ సంచారం.
అన్నీసమస్యలే సందేహాలేమాకు.

వెలుగులోనిచీకట్లే,
ఇరులలోనిమిణుగురులే చూస్తాం.
నూరుదోషాలలోనిఒక ఘోరం :
వ్యత్యాసాలూ,వ్యాఘాతాలే
అడుగడుగునామాకు.
మావంట మే మే వండుకోవాలి.
ఒక్కక్కమారువిస్తరే దొరకదు,
జీవితపుసన్నని సందులకే
ఆకర్షణమాకు.

మాదృష్టికి వర్తులమార్గం
ఆద్యంతరహితం.
సంధ్యాజీవులం, సందేహభావులం
ప్రశ్నలే,ప్రశ్నలే.
జవాబులుసంతృప్తిపరచవు.
మాకుగోడలు లేవు.
గోడలనుపగులగొట్టడమేఆ పని.

అలజడిమా జీవితం.
ఆందోళనమా ఊపిరి.
తిరుగుబాటుమా వేదాంతం.
ముళ్ళూ,రాళ్ళూ, అవాంతరాలెన్నిఉన్నా
ముందుదారి మాది

ఉన్నచోటుచాలును మీకు.
ఇంకావెనక్కి పోతామంటారుకూడా
మీలోకొందరు.

ముందుకుపోతాం మేము.
ప్రపంచంమా వెంట వస్తుంది.

తృప్తిగాచచ్చిపోతారు మీరు.
ప్రపంచంమిమ్మల్ని మరిచిపోతుంది.

అభిప్రాయాలకోసం
బాధలులక్ష్యపెట్టనివాళ్ళు
మాలోకివస్తారు.

అభిప్రాయాలుమార్చుకొని

సుఖాలుకామించే వాళ్ళు
మీలోకిపోతారు.

25-4-1937

మిథ్యావాది

మాయంటావా? అంతా

మిథ్యంటావా?

నాముద్దుల వేదాంతీ:

ఏ మంటావు?

మాయంటావూ? లోకం

మిథ్యంటావూ?

కనబడినదికనబడదని

వినబడినదివినబడదని

జగతిమరువు, సప్నం, ని

శ్శబ్దంఇది

మాయ:మాయ :

మాయంటావూ? అంతా

మిథ్యంటావూ?

జమిందారురోల్సుకారు

మాయంటావూ? బాబూ

ఏమంటావు?

మహారాజుమనీపర్సు

మాయంటావూ? సామీ

ఏ మంటావూ?

మరఫిరంగి, విషవాయువు

మాయంటావూ?ఏం,

ఏ మంటావు?

పాలికాపునుదుటి చెమట,

కూలివానిగుండె చెరువు,

బిచ్చగానికడుపు కరువు

మాయంటావూ?

తుపానులూ,భూకంపం,

తిరుగుబాట్లు,సంగ్రామం,

సంగ్రామం,సంగ్రామం,

మాయంటావూ? ఏయ్

ఏమంటావు?

జగతిమరపు, సప్నం, ని

శ్శబ్దం,ఇది

మాయ: మాయ :

మాయ: మాయ :

మాయ: మాయ :

మాయంటావూ? అంతా

మిథ్యంటావూ?

1937